క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నారాయణపేట: పట్టణంలో ఆదివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు స్తంభాలకు స్విచ్‌బోర్డు ఫిట్టింగ్ పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ మహమ్మద్ రఫీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సివిల్1 ఫీడర్ పరిధిలో ఉన్న పలు కాలనీలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. వినియోగదారులు, వ్యాపారస్తులు సహకరించాలని ఏఈ కోరారు.

ఓటరు జాబితా ప్రదర్శన

ధన్వాడ: మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రావు ఓటరు జాబితాను ప్రదర్శించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ రానున్న పంచాయతీ ఎన్నికల కోసం ఈ ఓటరు జాబితాను కార్యాలయంలో ప్రదర్శనకు ఉంచినట్లు తెలిపారు. మార్పులు చెర్పులు కోసం ఈనెల 21వరకు ఉంటుందన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

ఊట్కూరు: మండలంలోని కొత్తపల్లిలో పీడీఎస్ బియ్యాన్ని పట్టుకుని కేసునమోదు చేసినట్లు ఎస్ఐ కృష్ణం రాజు తెలిపారు. గ్రామానికి చెందిన అబ్దుల్లా 7 క్వింటాళ్ల 80 కేజీల బియ్యాన్ని గ్రామంలో నిల్వచేసి ఉండగా శుక్రవారం రాత్రి 100 నంబర్‌కు ఫిర్యాదు చేయడంతో పోలీసులు వెళ్లి పట్టుకుని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు అప్పజెప్పినట్లు ఆయన తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ కాలప్ప పంచనామ నిర్వహించి అక్కడే చౌకధర దుకాణంలో బియ్యాన్ని భద్రపరిచినట్లు తెలిపారు. ఈ విషయమై అబ్దుల్లాపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఏఎస్ఐ సంజీవయ్య తదితరులు పాల్గొన్నారు.

హిందీ పండిత్‌లకు సన్మానం



మక్తల్: హిందీ దివాస్ సందర్భంగా శనివారం పట్టణంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు డీవీచారి ఆధ్వర్యంలో హిందీ పండితుల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్, బీమేష్, లక్ష్మి, సంధ్య, నరేందర్, ఆనంద్, మొనప్ప, వెంకటేష్‌ను శాలువాతో సన్మానం చేశారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో సభ్యులు కోళ్ల వెంకటేష్, పృథ్వీరాజ్, అంజన్ ప్రసాద్, కట్ట వెంకటేష్, అంబ్రేష్, దామోదర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన విహారయాత్రలో విద్యార్థులు

నారాయణపేట రూరల్: పట్టణంలోని ప్రభుత్వ గ్రౌండ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం విజ్ఞాన విహారయాత్రకు వెళ్లారు. ఒక్కరోజు కార్యక్రమంలో భాగంగా జిల్లా శివారులోని ఏక్లాస్ పూర్ ఎకో పార్కును సందర్శించారు. అదేవిధంగా కొండపై ఉన్న తిమ్మప్పస్వామిని దర్శించుకున్నారు. ఈ మేరకు.. జీహెచ్ఎం వేణుగోపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతోపాటు ఆటవిడుపు ఉండాలని, క్షేత్రస్థాయి పర్యటనతో విజ్ఞానం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అధ్వానంగా రహదారులు

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకుని అధికారులు, ప్రజాప్రతినిధులు



గుంతల మయంగా మారిన ఉజ్జెల్లి బీటీ రోడ్డు



అధ్వానంగా ఉన్న వర్కూర్- నేరడగం రోడ్డు

మాగనూర్: మండల పరిధిలోని పలు గ్రామాలకు వెళ్లే రహదారులు అధ్వానంగా తయారైంది. ఈ రోడ్డుపై రాత్రిపూట వెళ్లేటప్పుడు గుంతలు ఉండటంతో చాలా ఇబ్బందిగా ఉందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే భయందోళనతో వాహనాలు నడపాల్సి వస్తుందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా మండలంలోని మాగనూర్ నుంచి వర్కూర్, నేరడగం, ఉజ్జెల్లి, ఇటు వడ్వాట్ నుంచి కొల్పూర్, మందిపల్లి వరకు ఉన్న ప్రధాన రహదారులు గుంతల మయంగా మారింది. ఆయా గ్రామాలకు వెళ్లే బీటీరోడ్లు నిర్మాణ పనులను జరిగి చాలా ఏళ్లు కావడంతో ప్రస్తుతం ఈ రహదారులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. దీనికి తోడు గతంలో కురిసిన వర్షాలకు రోడ్లు దెబ్బతిన్నాయి. రోడ్ల మధ్యలో అక్కడక్కడ బీటీ తొలగిపోయి అడుగులోతు గుంతలు ఉండటంతో వాటిని తప్పించబోయి వాహనాలు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత రోడ్లు భవనాల శాఖ అధికారులు స్పందించి వెంటనే రోడ్లు మరమ్మతు చేపట్టాలని ప్రయాణికులు, వాహనదారులు ప్రజలు కోరుతున్నారు.

పనుల్లో నాణ్యత పాటించాలి..



అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించాలి. ముఖ్యంగా మరమ్మతు పనుల్లో నాణ్యత పాటించాలి. ఎద్దైనా సరకుతో వాహనాలు వెళ్తే మరమ్మతుకు గురవుతున్నాయి. రోడ్డు పనులు చేసేటప్పుడు అధికారులు పర్యవేక్షించాలి.

– రవి, ఉజ్జెల్లి, వాహనదారుడు

మరమ్మతు చేపట్టాలి..



గుంతల రోడ్డుతో ప్రమాదాలు జరుగుతున్నాయి. వెంటనే మరమ్మతు చేపట్టాలి. గుంతల రోడ్డుపై ప్రయాణించాలంటేనే భయంగా ఉంటుంది. రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు చేపట్టాలి.

– వెంకటేష్, ఉజ్జెల్లి గ్రామస్తుడు.

ప్రతిపాదనలు పంపిస్తాం..



మండలంలోని పలు గ్రామాల బీటీ రోడ్లు ధ్వంసమైన మాట వాస్తవమే. అయితే వాటి మరమ్మతు కోసం సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం అందించాం. త్వరలోనే ప్రతిపాదనలు పంపించి రోడ్డు మరమ్మతు చేపడుతాం.

– మారుతి, పంచాయతీరాజ్ ఇన్‌చార్జి ఏఈ మాగనూర్

మహాలక్ష్మి పథకం ధ్రువపత్రాల పంపిణీ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఊట్కూర్: కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలుపరుచడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం మండలంలోని ఎడవెల్లి, చిన్నపొర్ల గ్రామాల్లో మహాలక్ష్మి పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్స్ ఉచిత విద్యుత్, అర్హులైన రైతులకు రూ. 2లక్షల రుణ మాఫీ పథకాలను అమలు పర్చిందన్నారు. అభయ హస్తం పథకం ద్వారా రూ. 500లకు గ్యాస్ సిలిండర్‌ను అందించాలనే ఉద్దేశంతో మహాలక్ష్మి పథకాన్ని చేపట్టమన్నారు. ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు సబ్సిడీ డబ్బులు వారి ఖాతాలో జమ అవుతాయన్నారు. అనంతరం లబ్ధిదారులకు మహాలక్ష్మి పథకం మంజూరు పత్రాలను అందించారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు ఎం. బాల్‌రెడ్డి, తహసీల్దార్ రవి, ఎంపీడీఓ ధనుంజయగౌడ్, ఏఓ గణేశ్‌రెడ్డి, ఎస్ఐ కృష్ణంరాజు, నాయకులు యజ్ఞేశ్వర్‌రెడ్డి, ఎం. మణెమ్మ, వెంకటేష్‌గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం

కృష్ణా: కున్సి జైనమందిరం నిర్వాహకులు విజయ రాజ్ తిలక్ సురాజీ జన్మదినం సందర్భంగా ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం మందిరంలో నిర్వహించిన వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.. కార్యక్రమంలో పీఠాధిపతి శ్రీ గురుమూర్తి శివాచార్య మహాస్వామి, నేరడగం పీఠాధిపతి శ్రీ పంచమ సిద్ధలింగ మహాస్వామి, ఆలయ కమిటీ సభ్యులు శివప్పసాకార్, నర్సప్ప, కాంగ్రెస్ నాయకులు రాంలింగప్ప, పిట్టల్ సిద్దప్ప, సుదర్శన్ పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి



సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న కొండయ్య

మక్తల్: వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపునకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని రాష్ట్ర బీజేపీ కార్యవర్గసభ్యుడు కొండయ్య అన్నారు. శనివారం మండలంలోని మాద్వార్‌లో శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో మండల బీజేపీ జనరల్ సెక్రటరీ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి పోలింగ్ బూత్‌కు 200మందిని సభ్యత్వం తీసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గంలో జెడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచు, ఎంపీటీసీ, ఎన్నికల్లో బీజేపీ విజయడంఖా మోగించాలని అన్నారు. ప్రధాని మోదీ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు ఇంటింటికీ చేరేవిధంగా కార్యకర్తలు కృషిచేయాలని కోరారు. బీజేపీ కార్యకర్తలు ఆన్‌లైన్‌లో సభ్యత్వనమోదు చేసుకోవాలన్నారు. మోదీ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ కర్నిస్వామి, డాక్టర్ ఆశప్ప, జిల్లా కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, నాగప్ప, పోలీస్ లక్ష్మారెడ్డి, వెంకటయ్య, శ్రీనివాస్, వీరేష్‌గౌడ్, వడ్లభాను, అశిరెడ్డి, వెంకటేష్, ముకుందారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శాంతియుతంగా నిర్వహించుకోవాలి



మాట్లాడుతున్న సీఐ దస్రూ నాయక్

మద్దూరు: గణేష్ నవరాత్రులు, ముస్లింల పండుగ మిలాదున్ నబీ రెండు ఒకేసారి రావడంతో ఇరు మతాలవారు శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని సీఐ దస్రూనాయక్, ఎస్ఐ రాంలాల్‌లు సూచించారు. శనివారం కొత్తపల్లి మండలంలోని భూనీడ్‌లో శాంతిసమావేశం నిర్వహించారు. ఇరు మతాల వారికి పిలిపించి అల్లర్లకు తావివ్వకుండా పండుగలను జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

ఊట్కూరు: వినాయక నిమజ్జనాన్ని శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని ఉత్సవ కమిటీ సభ్యులు ఎల్కోటి జనార్దన్‌రెడ్డి కోరారు. మండలంలోని భవానీ మందిర్‌లో వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం వినాయక ఉత్సవ సమితి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిర్వాహకులు భక్తిభజనలతో శోభయాత్రలో పాల్గొనాలని సమయపాలన పాటించాలని కోరారు. మండపాల వద్ద నిమజ్జనమయ్యే వరకు నిర్వాహకులు విధిగా ఉండాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో నర్సింహ, రాజు, మోనప్ప, అశోక్, భీంరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్‌ను రద్దు చేయాలి



మాట్లాడుతున్న మొహమ్మద్ అన్సార్ హుస్సేన్

నారాయణపేట: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్‌ను రద్దు చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని సీఎం రేవంత్‌రెడ్డి నిలబెట్టుకొని వెంటనే రద్దు చేయాలని రియల్ ఎస్టేట్స్ మార్కెటింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ అన్సార్ హుస్సేన్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో తప్పిదాల వల్ల గ్రామపంచాయతీ లేఔట్స్‌పై విధించిన ఆంక్షల వల్ల రియల్ ఎస్టేట్స్ రంగం కుదేలైందని, ప్రస్తుత ప్రభుత్వం గ్రామ పంచాయతీ లేఔట్స్ పై మిగిలి ఉన్న ప్లాట్లను వెంటనే రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభించాలని, అలాగే రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ చార్జీలను పెంచాలనే యోచనను విరమించుకోవాలని కోరారు. జిల్లా అధ్యక్షులు బి శివాజీ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల లేఔట్స్‌పై విధించిన అంశాలను ఎత్తివేయడం ద్వారా రిజిస్ట్రేషన్ల రూపంలో ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుందన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు బాబునాయక్ మాట్లాడుతూ ప్రభుత్వము ఎల్ఆర్ఎస్ రద్దు చేసి సామాన్య, మధ్యతరగతి ప్రజలకు న్యాయం చేయాలని, రిజిస్ట్రేషన్ ఆఫీసులకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవిగౌడ్, కార్యవర్గ సభ్యులు రాఘవేంద్ర, శీను, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

విజయోత్సవ సభ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

మరికల్: మండల కేంద్రంలోని నంది ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభ కరపత్రాలను టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సిరిసనోళ్ల బాలరాజు, ఉపాధ్యక్షుడు బాలరాజ్ విడుదల చేశారు. ఈమేరకు.. ఆయన మాట్లాడారు.. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి తీర్పును స్వాగతిస్తూ ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభ ఈ నెల 21న ఉదయం 11:30 మండల కేంద్రంలోని సూర్యచంద్ర కన్వెన్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్న విజయోత్సవ సభకు ప్రతి గ్రామం నుంచి మాదిగలు పెద్ద ఎత్తున తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గౌరవ సలహాదారులు నర్వ కృష్ణయ్య, కార్యదర్శి రామాస్వామి, పేట అధ్యక్షులు బాలరాజు, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు వెంకటయ్య, బాలకృష్ణ, నర్సింహులు, శివకుమార్, పెంటయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల పంపిణీ



పేటలో విద్యార్థులకు బహుమతి అందిస్తున్న ఉపాధ్యాయులు

నారాయణపేట రూరల్ : హిందీ దివస్‌ను శనివారం స్థానిక హిందీ ప్రచార సమితి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు హిందీ ప్రచార సమితి అధ్యక్షుడు హరినారాయణ బట్టడ్, హిందీ ప్రొఫెసర్ నర్సింహారావు కల్యాణి మాట్లాడుతూ.. దేశ భాష అయిన హిందీ భాషను ప్రచారం చేయడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని అన్నారు. హిందీ భాష దేశంలోని అన్ని ప్రాంతీయ భాషలను కలుపుకొని దేశ అభివృద్ధికి తోడ్పడుతుందని కొనియాడారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన సాంస్కృతిక పోటీల విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఆత్మారాం ఎడ్కే, హిందీ ప్రచార సమితి కార్యదర్శి అమర్నాథ్ కాంబ్లె, హిందీ ఉపాధ్యాయులు సుఖ్ దేవ్, విఠాల్ రావు, శ్రీనివాస్, సుధీర్, సత్యనారాయణ కాంబ్లె, శంకర్, దీపక్, హెచ్.నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

షీటీంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న షీటీం సభ్యులు

నారాయణపేట రూరల్: పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులకు శనివారం షీటీం బృందం ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు. ఈ మేరకు సభ్యులు సమాజంలో విద్యార్థినులపై వేధింపులు, మహిళా చట్టాలు, తదితర అంశాలపై వివరించారు. కార్యక్రమంలో షీటీం సభ్యులు సమీనా, చెన్నప్ప, బాలరాజ్, పాఠశాల ప్రిన్సిపాల్ ఖాజా మహబూబ్‌ఖాన్, ఉపాధ్యాయులు అబ్దుల్ అలీం, శివకుమార్, అజిత్, ఫయాజుద్దీన్, సుదర్శన్, హిరణ్, నారాయణ, విజయభాస్కర్, పవన్ పాల్గొన్నారు.

విజ్ఞానమేళ ప్రారంభం



ప్రదర్శనలు ఇస్తున్న విద్యార్థులు

నారాయణపేట రూరల్ : ఉమ్మడి పాలమూరు జిల్లా (విభాగ్) స్థాయిలో శిశు మందిరం విద్యార్థులకు పేటలో శనివారం విజ్ఞానమేళ ప్రారంభమైంది. తొలి రోజు గణిత విజ్ఞాన, సంస్కృతి మేలా కార్యక్రమాలు కొనసాగాయి. ఈ మేరకు.. ముఖ్య వక్తలు మాట్లాడుతూ.. సైన్స్ ఫెయిర్లు విద్యలో ఉత్సుకత, విమర్శనాత్మక ఆలోచన, ప్రయోగాత్మక అభ్యాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. తద్వారా విద్యార్థులకు మంచి శాస్త్రీయ భావనలను అన్వేషించడానికి అవకాశాలను అందిస్తాయన్నారు. అనంతరం ప్రదర్శనలు నిర్వహించారు. సరస్వతీ విద్యాపీఠం జిల్లా గౌరవ అధ్యక్షుడు రతంగపాండురెడ్డి, సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, బాలరాజు, కృష్ణయ్య, దూస సీతారాములు, లక్ష్మయ్యగౌడ్, డాక్టర్ ప్రసాద్‌శెట్టి, ప్రబంధకారిణి సభ్యులు పాల్గొన్నారు.

రాజారెడ్డికి నివాళి

మద్దూరు: సీపీఐ జిల్లా సమితి ఆహ్వానిత సభ్యుడు రాజారెడ్డి ఇటీవలే మృతి చెందారు. పార్టీ జిల్లా కార్యదర్శి కొండన్న, జిల్లా సమితి సభ్యుడు వెంకటేష్, సంతోష్, నర్సింహులు, చాకలి వెంకటేష్ తదితరులు శనివారం కొత్తపల్లి మండలంలోని తిమ్మారెడ్డిపల్లిలో ఆయన స్వగృహంలో నిర్వహించిన సంతాప సభలో పాల్గొని రాజారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ మేరకు.. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఎస్‌జీఎఫ్ క్రీడల్లో ప్రతిభ

కోస్గి: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన క్రీడా పోటీల్లో గుండుమాల్ ఏకే స్పోర్ట్స్ అకాడమి విద్యార్థులు ప్రతిభ చూపారు. అండర్-17, అండర్-14వాలీబాల్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించారు. ఖోఖో పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించారు. ఎంపికైన విద్యార్థులు జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఎంపికైన విద్యార్థులను శనివారం మండల కేంద్రంలో ఏకే అకాడమి అధినేత అంజయ్య యాదవ్, మాజీ సర్పంచ్ సురేష్‌రెడ్డి, శిశు మందిర్ కరస్పాండెంట్ రాజరెడ్డి, సాధిక్ అభినందించారు.

నిందితుడికి రిమాండ్

కృష్ణా: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట గత పదిరోజులుగా దళితులను అవమానించిన వ్యక్తిని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ రిలే నిరహార దీక్షలు చేపట్టారు. కాగా ఈ విషయంలో తహసీల్దార్ దయాకర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని నిందితుడైన చక్రపాణిని అరెస్టు చేయించి, ఆయనను రిమాండ్‌కు పంపించినట్లు శనివారం విలేకరులకు తెలియజేశారు. దీంతో దళిత సంఘాల నాయకులు తమ రిలే దీక్షలను విరమించినట్లు తెలిపారు.

సీతారాం ఏచూరి మృతి తీరనిలోటు



మక్తల్‌లో చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మక్తల్:సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి దేశంలో కమ్యూనిస్టు పార్టీ లు, వామపక్ష, సామాజిక ఉద్యమాలకు తీరని లోటని ప్రజాసంఘాల నాయకులు అన్నారు. శనివారం పట్టణంలోని చౌరస్తాలో సీతారం ఏచూరి సంతాప సభ నిర్వహించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయనను ఆదర్శంగా తీసుకోని ఐక్య ప్రజా, కార్మిక వర్గ పోరాటాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. గోవిందురాజులు, ఆంజనేయులు, లక్ష్మణ్, భరత్, వెంకటయ్య, నర్సింహ, వెంకటప్ప, నర్సింహులు, రాయప్ప పాల్గొన్నారు.

మాగనూర్: సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి మృతిపై మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు పి. ఆంజనేయులు మాట్లాడారు.. కార్యక్రమంలో నాయకులు భరత్‌కుమార్, వాకిటి వెంకటయ్య, బ్యాగరి నర్సింహులు, గొల్ల నరేష్, భాస్కర్, రాఘవేంద్ర, వెంకటయ్య, సూర్యప్రకాష్, అశోక్, వెంకటేష్, సిద్దప్ప, హన్మంతు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఏక దంతుడికి పూజలు



దామరగిద్దలో గణనాథుడికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

నారాయణపేట రూరల్: పట్టణంలోని వివిధ కాలనీలో ప్రతిష్ఠించిన గణనాథులకు లయన్స్‌క్లబ్ సభ్యులు ఎక్బోటి బాలాజి, లత దంపతులు, వల్లంపల్లి ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం సుజాత, బస్వరాజ్‌గౌడ్ దంపతులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు.. చేపట్టిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎంపీపీ రాంపురం సదాశివ రెడ్డి ప్రారంభించారు. విద్యార్థులు లంబోదరుడిని దర్శించుకుని భోజనం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రాజేష్‌కుమార్, టీచర్లు సుజాత, నమ్రత, అఖిల, సౌజన్య, రేవతి, అనిత, భారతి, శ్రీనివాస్, తిరుపతి పాల్గొన్నారు.

దామరగిద్ద: మండల కేంద్రంలోని సంజీవరాయ ఆలయంలో ప్రతిష్ఠించిన వినాయకుడి పూజల్లో ఎమ్మెల్యే పర్ణికారెడ్డి పూజలు నిర్వహించారు. అలాగే పిడెంపల్లిలో వినాయక నిమజ్జనోత్సవాలు చేపట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి, రఘు, వెంకటరాములు, వెంకట్రామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు: మండలంలో ప్రతిష్టించిన ఏకదంతుడికి భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మండలం కేంద్రంలోని పలు ఆలయంలో ప్రతిష్టించిన గణనాథుల వద్ద అన్నదానం నిర్వంహించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో గణనాథుడికి ప్రత్యేక పూజలతోపాటు అన్నదానం చేపట్టారు.

మరికల్: మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన మట్టి వినాయకుడి వద్ద భక్తులు పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. అదేవిధంగా మండలంలోని వినాయక మండపాల వద్ద పోలీసులు డాగ్ స్క్వాడ్‌లతో తనిఖీలు నిర్వహించారు. మండపాల నిర్వహకులు భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, నిమజ్జనంలో ఏలాంటి పొరపాటు రాకుండా శాంతియుతంగా నిర్వహించుకోవాలని సూచించారు

ధన్వాడ: మండలంలో ప్రతిష్ఠించిన గణనాథుడికి ఎంపీ డీకే అరుణ పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ మేరకు.. మండపాల నిర్వాహకులు ఆమెకు శాలువాతో సన్మానం చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. అలాగే మారుతినగర్ వినాయకుడి వద్ద స్వామివారికి మహిళలు ప్రత్యేక పూజలు చేశారు.

మక్తల్: పట్టణంలోని మణికంఠకాలనీలో శనివారం కాలనీవాసులు గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. వినాయకుడికి నైవేద్యం సమపర్చించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం దాండియా నృత్యాల ఆడారు. అంనతం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వమించారు. ఈ కార్యక్రమలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.



మక్తల్‌లో పూజలో పాల్గొన్న మహిళలు



పేటలో పూజలో పాల్గొన్న భక్తులు